# Joint Press Release of the 10th Round of China-India Corps Commander Level Meeting

February 21, 2021

---

# చైనా-భారత్ 10వ విడత కోర్ కమాండర్ స్థాయి సమావేశం యొక్క ఉమ్మడి పత్రికా ప్రకటన

ఫిబ్రవరి 21, 2021

చైనా-భారత్ 10వ విడత కోర్ కమాండర్ స్థాయి సమావేశం ఫిబ్రవరి 20న చైనా వైపున ఉన్న మోల్డో/చుషుల్ సరిహద్దు భేటీ కేంద్రం వద్ద జరిగింది. పాంగాంగ్ సరస్సు ప్రాంతంలో ఫ్రంట్‌లైన్ దళాల ఉపసంహరణను సజావుగా పూర్తి చేయడాన్ని ఇరు పక్షాలు సానుకూలంగా మదింపు చేశాయి. పశ్చిమ సెక్టార్‌లో లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్‌ఏసీ) వెంబడి ఇతరత్రా మిగిలిన అంశాలను పరిష్కరించుకోవడం కోసం ఈ కీలకమైన ముందడుగు ఒక మంచి ఆధారాన్ని అందించింది. పశ్చిమ సెక్టార్‌లోని ఎల్‌ఏసీ వెంబడి ఇతర అంశాలపై వారు నిష్కల్మషంగా అలాగే కూలంకషంగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తమ దేశ నాయకుల మధ్య కుదిరిన ప్రధానమైన ఏకాభిప్రాయాలను అనుసరించేందుకు, తమ మధ్య కమ్యూనికేషన్ మరియు చర్చలను కొనసాగించేందుకు అలాగే క్షేత్ర స్థాయిలో పరిస్థితిని స్థిరీకరించడం మరియు నియంత్రణలో ఉంచడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి. మిగిలిన ఇతర అంశాల విషయంలో స్థిరమైన మరియు ఒక క్రమబద్ధమైన పరస్పర ఆమోదయోగ్య పరిష్కారానికి ప్రయత్నించడం, అదేవిధంగా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి మరియు ప్రశాంతతలను ఉమ్మడిగా పరిరక్షించేందుకు కూడా వారు సమ్మతించారు.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 21, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.